రైస్‌మిల్ గుమాస్తా..

మినీ ఇండస్ట్రీకి ఓనర్

ఫ్యాక్టర్లీలో తయారైన మొలలను చూపుతున్న యజమాని గంగరాజు

- వేములవాడలో మొలలు, కంచె తయారీ పరిశ్రమ
- మరో 20 మందికి ఉపాధి
- నాలుగేళ్లలోనే విస్తరించిన వ్యాపారం
- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఇక్కడి నుంచే సరఫరా
- నెలకు ₹40లక్షల టర్నోవర్
- ఇతర దేశాలకు ఎగుమతి దిశగా అడుగులు
- మలేషియా టెక్నాలజీ యంత్రం కొనుగోలు
- ఆదర్శంగా కోనాయిపల్లికి చెందిన గడ్డమీది గంగరాజు

ఒక లక్ష్యం, సాధించాలనే తపన, నిత్య ఆచరణ ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. మన ప్రయత్నం ఫలించి ఉన్నత స్థానాలకు తీసుకెళ్తుంది. అందుకు వేములవాడ మండలం కోనాయిపల్లికి చెందిన గడ్డమీది గంగరాజు జీవితమే నిదర్శనంగా నిలుస్తున్నది. నాడు దినసరి కూలీ.. రైస్‌మిల్లులో గుమాస్తాగా.. ఎడారి దేశంలో కార్మికుడిగా పనిచేసి తిరిగి స్వదేశానికి తిరిగివచ్చిన ఆయనకు ఓ రోజు తట్టిన ఆలోచన తన జీవితాన్నే మార్చివేసింది. ₹40లక్షల పెట్టుబడితో వేములవాడలో ప్రారంభించిన మొలల వ్యాపారం నాలుగేండ్లలోనే విస్తరించి రాష్ట్రంలోనే ఫేమస్ ఇండస్ట్రీయలిస్టుగా నిలబెట్టింది. ప్రస్తుతం నెలకు ₹40లక్షల టర్నోవర్ సాధిస్తున్న గంగరాజు, తాను వృద్ధిలోకి రావడమే కాదు తన పరిశ్రమలో మరో 20 మందికి ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. - వేములవాడ, జూలై 3

కోనాయిపల్లికి చెందిన గడ్డమీది గంగరాజు కష్టపడుతూ పైకి వచ్చాడు. దుబాయ్‌లోని మొలల ఫ్యాక్టరీలో పనిచేస్తున్నప్పుడే తాను కూడా ఇండియాలో ఇలాంటి పరిశ్రమ పెట్టాలని అనుకున్నాడు. అక్కడ కష్టపడి పనిచేసి మేనేజర్ స్థాయికి ఎదిగాడు. తర్వాత అలా వదిశ్లపాటు చేసిన వృత్తిలో అనుభవం సంపాదించుకొని తిరిగి స్వగ్రామానికి చేరుకున్నాడు. అక్కడ మొలల ఫ్యాక్టరీలో పనిచేసిన అనుభవం ఉండడంతో వేములవాడలో అద్దె ప్రతిపాదికన ఒక షెడ్డు తీసుకొని శ్రీ సాయి ఇండస్ట్రీస్ పేరుతో మొలల వ్యాపారాన్ని ప్రారంభించారు.

మొలల తయారీ కోసం మిషన్ వద్ద అమర్చుకున్న ముడి సరుకు వైర

అన్ని ప్రాంతాలకు సప్లయ్ చేస్తున్న

నేను బ్యాంకు రుణంతో నాలుగేళ్ల క్రితం ₹40లక్షలతో వ్యాపారాన్ని ప్రారంభించిన. కష్టానికి ఫలితం దక్కినట్లుగా నెలకు ₹40లక్షల వ్యాపారం చేస్తున్నా. ఇటీవలే మలేషియా టెక్నాలజీకి చెందిన అధునాతన మొలల యంత్రాన్ని ₹30లక్షలు వెచ్చించి కొన్న. దీని ద్వారా ఉత్పత్తి అయ్యే మొలలు విదేశాలకు కూడా ఎగుమతి చేయవచ్చు. ప్రస్తుతం 12 గంటల స్థలంలో సొంతంగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేసుకొని ఉపాధి కల్పిస్తూ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్తున్న. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు సప్లయ్ చేస్తున్న.

-గడ్డమీది గంగరాజు, శ్రీ సాయి ఇండస్ట్రీస్ యజమాని

రాష్ట్రంలోనే టాప్ త్రీ కంపెనీగా..

గంగరాజు బ్యాంకు రుణంతో ₹40లక్షలు పెట్టుబడి పెట్టి వ్యాపారంలోకి దిగాడు. మొలల తయారీకి అవసరమైన మూడు మిషన్లు కొనుగోలు చేశాడు. మంచి లాభాలు రావడంతో క్రమంగా వ్యాపారాన్ని విస్తరించాడు. ప్రస్తుతం 20మిషన్లతో రోజుకు నాలుగు టన్నుల మొలలు తయారు చేస్తూ నెలకు ₹40లక్షల వ్యాపారం చేస్తున్నాడు. వీటితోపాటు వ్యవసాయ భూములకు వేసే ఫెన్సింగ్ వైర్లు కూడా తయారు చేస్తున్నాడు. రాష్ట్రంలోనే టాప్ త్రీ కంపెనీగా ఎదిగి వ్యాపారాన్ని తెలంగాణ వ్యాప్తంగా విస్తరించాడు. తాను వృద్ధిలోకి రావడమే కాదు తన పరిశ్రమలో 20మందికి ఉపాధి కల్పిస్తున్నాడు. అందులో ఇద్దరు డ్రైవర్లు మినహా మిగతా వారందరూ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నారు. కాగా, గంగరాజు మొలల తయారీకి అవసరమయ్యే ముడి సరుకును ప్రత్యేస్ నుంచి దిగుమతి చేసుకుంటున్నాడు. నాణ్యమైన వస్తువుల తయారీకి అక్కడి సరుకే బాగుంటుందని చెబుతున్నాడు.

మిషన్ పై తయారవుతున్న ఫెన్సింగ్ జాలి

ఫ్యాక్టర్లీలో తయారవుతున్న పలు రకాల మొలలు

దుర్మేడ్ పల్లె దవాఖానా

- ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు
- పల్లె, బస్తీ దవాఖానలతో తీరిన చింత
- సద్వినియోగం చేసుకుంటున్న ప్రజలు
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 326 పల్లె దవాఖానలు
- మరో 12 బస్తీ దవాఖానలు

ఇంటి ముంగిటకే

సర్కారు వైద్యం

ఓపీ పెరుగుతోంది

రోజు రోజుకూ ఓపీ పెరుగుతోంది. వివిధ రకాల జబ్బులతో పేషెంట్స్ వస్తున్నారు. చిన్న చిన్న సమస్యలతో వచ్చే వారికి ఇక్కడే సేవలు అందిస్తున్నాం. బీపీ, షుగర్ చెక్ చేసి అవసరమైన వారికి మందులు ఇస్తున్నాం. గర్భిణులకు పరీక్షలు చేస్తున్నాం. పిల్లలకు టీకాలు కూడా వేస్తున్నాం. రోజుకు 20 నుంచి 25 మంది పేషెంట్లు వస్తున్నారు. మా పల్లె దవాఖాన పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వస్తున్నారు. అవసరమైన వారిని చామన్‌పల్లిలోని పీహెచ్‌సీకి పంపిస్తున్నాం. అక్కడ కూడా పరీక్షలు నిర్వహించి మందులు ఇస్తున్నారు.

- డాక్టర్ కే శోభ, దుర్మేడ్ పల్లె దవాఖాన

నొప్పి గోలీలు ఇచ్చిండ్రు

దవాఖాన మా ఇంటి ముందటనే పెట్టిండ్రు. మొన్న నొప్పి గోలీలు ఇచ్చిండ్రు. మంచిగ పనిచేసినయ్. ఒడ్సిపోతే మల్లచ్చిన. మంచిగ సూత్తండ్రు. నొప్పుల గోలీలకు పైవేట్ల నెలకు బగ్గనే పైసలైతముండే. ఇప్పుడు ఉత్తగనే ఇత్తండ్రు. సంతోషంగున్నది. దగ్గచ్చినా, తుమ్మచ్చినా కన్నారం పాయ్యెబోళ్లు ఇప్పుడు ఇక్కన్నే చూపించుకుంటుండ్రు.

- బెజ్జంకి వెంకటమ్మ

దెబ్బతాకితే మంచిగ చూసిండ్రు

మొన్న అడ్డంబడితే దెబ్బతాకింది. ఈడికే అచ్చిన. మంచిగ చూసిండ్రు. మంచి మందులిచ్చిండ్రు. బలానికి సుతం మందులిచ్చిండ్రు. నాకు దెబ్బతాకితే కన్నారం బోయి చూపిచ్చుకుంటుంది. ఈన్నే దవాఖాన ఉన్నదని సిస్టర్లు చెప్పి పట్టుకచ్చి మరీ చూపిచ్చిండ్రు. ముందుగాలు నమ్మికం అనిపియ్యలే. మందులేసుకున్న. మంచిగనిచ్చిండ్రు..

- తంగళ్లపల్లి లింగమ్మ

నెల నెలా ఇక్కడనే చూపించుకుంటున్న

నెల నెలా ఇక్కన్నే చూపించుకుంటున్న. ఇక్కడ దవాఖాన పెట్టినంక నాలాంటి గర్భిణులు కరీంనగర్ పాయ్యే బాధ తప్పింది. ఎసోంటి సమస్య ఉన్నా చెప్పుకునేతానికి ఇక్కడ డాక్టర్ ఉన్నరు. మంచిగ చూస్తున్నరు. ఇప్పుడు నేను అవ్వసరం అయితేనే కరీంనగర్ పోతున్న. చిన్న చిన్న ప్రాబ్లమ్స్ ఉంటే ఇక్కన్నే చూపించుకుంటున్న. చాలా సంతృప్తిగా ఉంది. - కాసిపాక లర్జన, గర్భిణి

నగరంలోని బస్తీ దవాఖాన

దవాఖానాలో వృద్ధుడిని పరీక్షిస్తున్న డాక్టర్ శోభ

కరీంనగర్, జూలై 3 (నమస్తే తెలంగాణ) : దూరం వెళ్లలేని, రవాణా ఖర్చులు కూడా భరించలేని నిరుపేదల చెంతకే వైద్య సేవలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పల్లె, బస్తీ దవాఖానలను ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు ప్రతి మండలానికి ఒక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఉండగా, వీటి కింద కనీసం 20కిపైగా గ్రామాలున్నాయి. వీటి పరిధిలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయి. పీహెచ్‌సీలో వైద్యులు, ఉప కేంద్రాల్లో ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు సేవలు అందిస్తున్నారు. అయితే, పీహెచ్‌సీల్లో వైద్య సేవలు పొందాలంటే మండల కేంద్రాలకు వెళ్లాల్సిందే. లేదంటే జిల్లా కేంద్రంలోని ప్రధాన దవాఖానకు వెళ్లకు తప్పదు. చిన్న జ్వరం వచ్చినా, అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగి గాయాల పాలైనా వైద్యం కోసం దూరంగా ఉన్న మండల కేంద్రానికో, జిల్లా కేంద్రానికో వెళ్లాల్సిందే. సమయం అనుకూలించక చాలా మంది ప్రజలు దూరంగా ఉన్న ప్రభుత్వ వైద్య కేంద్రాలకు వెళ్లలేక పోతున్నారు. ఈ నేపథ్యంలో పల్లె దవాఖానల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఆరోగ్య విధానాన్ని ప్రవేశ పెట్టింది. ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 326 పల్లె, 12 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేసింది. కరీంనగర్ జిల్లాలో 139 ఉప కేంద్రాలు ఉండగా ప్రస్తుతానికి 97 పల్లె దవాఖానలను ఏర్పాటు చేసింది. ఒక మెడికల్ ఆఫీసర్, ఇద్దరు ఏఎన్‌ఎంలు, ఇద్దరు ఆశ కార్యకర్తలను వీటిలో అందుబాటులో ఉంచి స్థానిక ప్రజలకు ప్రభుత్వం వైద్య సేవలు అందిస్తోంది

నూతన విధానంతో సత్ఫలితాలు

పల్లె, బస్తీ దవాఖానల ఏర్పాటు సత్ఫలితాలనిస్తోంది. ప్రతి పల్లె దవాఖానలో రోజుకు 25 నుంచి 30 మంది ప్రజలు ఓపీ చూపించుకుంటున్నారు. చిన్న జ్వరం, జలుబు, తదితర రుగ్మతలకు ఇక్కడ వైద్యం అందుతోంది. మొత్తంగా 14 రకాల వైద్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు, పిల్లలకు బుధ, శనివారాల్లో వైద్యాధికారి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. క్యాన్సర్, మధుమేహం, బీపీ వ్యాధిగ్రస్తులకు ఇక్కడే పరీక్షలు నిర్వహించి, తగిన మందులు అందిస్తున్నారు. నవజాత శిశువులు, కౌమార వయస్సు పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నారు. పల్లె దవాఖానా పరిధిలో కుటుంబ నియంత్రణ పాటించేలా అవగాహన కల్పిస్తున్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధులు, కంటి సమస్యలకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైన చికిత్సలు కూడా అందిస్తున్నారు. మానసిక ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి అవసరమైన దవాఖానాలకు సిఫారసు చేస్తున్నారు. 105 రకాల మందులు ఇక్కడే ఉచితంగా అందిస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం 10.30 గంటల నుంచి 3.30 వరకు పల్లె దవాఖానాలు సేవలు అందిస్తుండగా, ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు.

మంచిగ సూత్తండ్రు

దవాఖాన పెట్టిన మొదట్ల ఎవ్వలు రాలే. ఇప్పుడు చానా మందే అచ్చి చూపిచ్చుకుంటుండ్రు. జరమచ్చినా, కాళ్లు రెక్కలు నొచ్చినా మా అసోంటి ముసలోళ్లు ఈడికే అత్తండ్రు. మంచిగ చూపించుకొని మందులు తీస్కపోతుండ్రు. పనిసుతం చేత్తన్నయి. నాకు కాళ్లేతులు గుంజుతున్నయని అచ్చిన. మందులిచ్చిండ్రు. నమ్మికంతోని ఏసుకుంట.

-భక్తు హన్మండ్లు

పెయ్యి తింపుతందని అచ్చిన

పెయ్యి తింపుతందని ఈ దవాఖానకచ్చిన.. బీపీ చెక్ చేసిండ్రు. ఉన్నదని చెప్పిండ్రు. మందులు సుతం ఇచ్చిండ్రు. మూడు రోజులు ఏసుకున్నంక మళ్ల రమ్మన్నరు. ఇంకోసారి చెక్ చేస్తరట. ఇసోంటి చిన్న సమస్యకే ఇన్నోట్లులు కరీంనగర్ పోతుంటిమి. ప్రైవేట్ దవాఖాన్ల పైసలు పెట్టి చూపించుకుందుము. ఇప్పుడు ఊళ్లనే దవాఖాన అయినంక మంచిగ అనిపిస్తుంది. - బుర్ర తిరుపతి